భద్రకాళీ చెరువు మట్టి అమ్మకం

ఘనపు మీటర్ మట్టి రూ.144

వరంగల్, నవంబర్ 22 : భద్రకాళీ చెరువు పూడికతీత పనుల్లో భాగంగా చెరువులోని నల్ల మట్టి విక్రయానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఒక ఘనపు మీటరు నల్ల మట్టికి రూ.144 ధర చెల్లించాలని ఇరిగేషన్ కార్యనిర్వాహక ఇంజినీర్ సీతారాం ఒక ప్రకటనలో తెలపారు. మట్టి కావాల్సిన వారు నక్కలగుట్టలోని ఇరిగేషన్ డివిజన్-2 కార్యాలయంలో 30వ తేదీ లోపు సంప్రదించాలన్నారు. వివరాలకు 9000172954లో సంప్రదించాలన్నారు.

రేపు సీనియర్ కబడ్డీ ఎంపిక పోటీలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 22 : జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న మధ్యాహ్నం 2 గంటలకు హనుమకొండలోని జేఎన్ఎస్‌లో సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల సారంగపాణి శుక్రవారం తెలిపారు. పాల్గొనే మహిళలు 75 కిలోల్లోపు, పురుషులు 85 కిలోల్లోపు బరువు ఉండాలని, ఇందులో ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

'ఆరు గ్యారెంటీలతో ప్రయోజనం లేదు'

శాయంపేట, నవంబర్ 22 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల వల్ల ప్రజలకు పెద్దగా ప్రయోజనం లేదని ధర్మసమాజ్ పార్టీ మండలాధ్యక్షుడు మల్యా ల అమరేందర్ అన్నారు. శుక్రవారం పేద, మధ్యతరగతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇళ్లు ఇవ్వాలని తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

హసన్‌పర్తి, నవంబర్ 22 : రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ అన్నారు. ఈ నెల 26 నుంచి జనవరి 26 వరకు నిర్వహించే ప్రచారోద్యమ కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని వంగపహాడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభించారు. కార్యక్రమంలో దోమ కుమార్, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

BEFORE THE HONBLE TELANGANA STASTE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: HYDERABAD
FA.No.426 of 2024
Between:
Kesari Adupa. .....Appellant
AND
Gurram Sathish. .....Respondent
NOTICE THROUGH PAPER PUBLICATION
TO:
GurramSathish, S/o Ramagoud, Hindu, Age: 46 years, Occ: Engineer, R/o 4-369/1, Beside Kits College, Yerragattugutta, Hasanparthy Mandal, Hanumakonda District– 506001
WHEREAS above named appellant filed above First Appeal against you. You are hereby noticed through publication to attend before the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Hyderabad on the day of 10-12-2024at 10-30 A.M. to defend aforesaid case and in default of your appearance on the day specified, Itwill be heard and determined in your absence.
(BY THE ORDER OF HON'BLE TSCDR COMMISSION)
Sd- KESARI ADUPA
PARTY IN PERSON
HANAMKONDA- DIST.
Date: 22-11-2024 .

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఘనంగా వినయ్‌భాస్కర్ జన్మదిన వేడుకలు

హనుమకొండ చౌరస్తా/న్యూశాయంపేట/కాజీపేట/హనుమకొండ/వరంగల్ లీగల్, నవంబర్ 22: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ జన్మదిన వేడుకలను 5, 31, 49వ డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. 5వ డివిజన్ అధ్యక్షుడు బొల్లపల్లి చందర్, డివిజన్ మాజీ అధ్యక్షుడు వేల్పుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పండుగ సాగర్, సమ్మయ్య, అరవింద్, రాజు, రవి, విశాల్, ప్రభాకర్, కోడం సంపత్, ఫాతిమాచారి, జానకీరాములు, సదానందం పాల్గొన్నారు. కాజీపేట చౌరస్తాలో బెదరికోట రంజిత్ కుమార్, డీజిల్ కాలనీ చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనుకరాజు, రైల్వే శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో పాము రాజేశ్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అయ్యాల దానం ఆధ్వర్యంలో సెయింట్ ఆన్స్ ఓల్డ్ ఏజ్ హోంలో అనాథ వృద్ధులకు అన్నదానం చేశారు. 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేశ్, ఓల్డ్ ఏజ్ హోం ఇన్‌చార్జి సిస్టర్ నిర్మల, మార్క్ పీటర్, సుంచు కృష్ణ, గబ్బెట శ్రీనివాస్, ఎండీ అష్జల్, నయీం జుబేర్, పాలడుగుల శివకుమార్, తేలు సారంగపాణి, యాదగిరి, మర్యా ల కృష్ణ, బరిగెల వినయ్, సయ్యద్ సర్వర్ పాల్గొన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సు మారు 20 ఏళ్లు ప్రజా ప్రతినిధిగా ఓరుగల్లు నగరానికి వేల కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన ఘనత దాస్యంకు దక్కుతుందన్నారు. కార్పొరేటర్ బొంగు అశోక్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, పోలెపల్లి రామ్మూర్తి, బండి రజినీకుమార్, బుద్ధె వెంకన్న, రఘు, వరుణ్ పాల్గొన్నారు. కేయూలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్‌చంద్ర, కో ఆర్డినేటర్ ఆరూరి రంజిత్, రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, గొల్లపల్లి వీరస్వామి, బీఆర్ఎస్వీ కేయూ నాయకులు పస్తం అనిల్, రత్నం అశోక్, రోహిత్, మహ్మద్, కిరణ్, రాము, పవన్ పాల్గొన్నారు. అలాగే, బీఆర్ఎస్ లీగల్ సెల్ కార్యాలయంలో లీగల్ సెల్ అధ్యక్షుడు గుర్రాల వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. న్యాయవాదులు బీ సోమేశ్వరరావు, తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, వద్దిరాజు గణేశ్, అబ్దుల్ నబి, మొలుగూరి రంజిత్, వసంత్ యాదవ్, శివరాజ్, రవి, వేణు పటేల్, శ్రీరాం కిరణ్‌కుమార్, రాంప్రసాద్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

హనుమకొండ : కేక్ తినిపించుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

న్యూశాయంపేట : 49వ డివిజన్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

హనుమకొండ చౌరస్తా : పండ్లు పంపిణీ చేస్తున్న అధ్యక్షుడు చందర్

కాజీపేట : ఆశ్రమంలో అనాథ వృద్ధులకు అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గ్యాస్ లీకై రెండు ఇళ్లు దగ్ధం

రూ.4లక్షల ఆస్తి నష్టం

కమలాపూర్, నవంబర్ 22 : మండలంలోని భీంపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ లీకై నిప్పంటుకోవడంతో రెండు ఇళ్లు దగ్ధమైనట్లు గ్రామస్తులు శుక్రవారం తెలిపారు. బోళ్ల సంపత్ ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీక్ కావడంతో మంటలు చెలరేగాయి. కర్రలతో నిర్మించిన రేకుల ఇల్లు కావడంతో నిప్పంటుకుని పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. పక్కనే ఉన్న సుల్గూరి మొగిలి ఇంటికి నిప్పంటుకుని ఇంట్లోని గృహోపకరణాలు, సామగ్రి దగ్ధమైనట్లు చెప్పారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా, ఘటనా స్థలానికి చేరుకున్న ఫైరింజన్ అధికారులు మంటలు ఆర్పివేశారు. రెండు ఇళ్లు దగ్ధం కావడంతో సుమారు రూ.4లక్షలకుపైగా ఆస్తి నష్టం జరిగినట్లు వెల్లడించారు. సీఐ హరికృష్ణ ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.

కుటుంబ సభ్యులకు మహిళ అప్పగింత

హనుమకొండ, నవంబర్ 22 : తప్పిపోయిన ఓ మహిళను కుటుంబ సభ్యులకు శుక్రవారం అప్పగించినట్లు హనుమకొండలోని సఖీ సెంటర్ అడ్మిన్ హైమావతి తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో ఓ మహిళ బుధవారం మధ్యాహ్నం నుంచి కూర్చొని ఉందనే సమాచారం మేరకు అక్కడికి వెళ్లి, సఖీ సెంటర్‌కు తీసుకొచ్చి తాత్కాలిక వసతి కల్పించామన్నారు. మహిళకు కౌన్సెలింగ్ ఇచ్చి, వివరాలు సేకరించగా తనది నర్సంపేట అని తెలిపిందన్నారు. పూర్తి వివరాలు తెలుసుకొన్న సఖీ సెంటర్ నిర్వాహకులు మహిళ చిన్న అల్లుడికి కాల్ చేసి మాట్లాడి ఆమెను తన కూతురికి అప్పగించినట్లు తెలిపారు.

మార్చిన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద అధికారులు

ట్రాన్స్‌ఫార్మర్ మార్పు

హనుమకొండ, నవంబర్ 22 : రాబోయే వేసవికి అనుగుణంగా యాదవ నగర్ సబ్ స్టేషన్‌లో 5ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 8ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చినట్లు హనుమకొండ ఎస్ఈ వెంకటరమణ, టౌన్ డీఈ సాంబారెడ్డి తెలిపారు. డీఈ దర్శన్‌కుమార్, ఏడీఈ జానకీరామ్ రెడ్డి పాల్గొన్నారు.

'ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి'

శాయంపేట, నవంబర్ 22 : శాయంపేట సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల ఇన్‌చార్జి ఇస్మాయిల్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గురుకులంలో సమస్యలను పరిష్కరించకుండా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సమస్యలు తమ దృష్టికి రాగా, గురుకులానికి వెళ్తే లోపలికి రాకుండా అడ్డుకున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్ పాల్గొన్నారు.

రేకుల షెడ్డు తొలగించిన వారిపై ఫిర్యాదు

ఆత్మకూరు, నవంబర్ 22 : నకిలీ పత్రాలు సృష్టించి, రేకుల షెడ్డును తొలగించిన ఇద్దరిపై మండల కేంద్రానికి చెందిన బాధితుడు కక్కెర్ల నరేశ్ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నరేశ్ ఫిర్యాదు మేరకు కక్కెర్ల నగేశ్, మామిడాల రవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై పరమేశ్ తెలిపారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో

భోజనాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రమేశ్

ఎల్కతుర్తి, నవంబర్ 22 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం ఆర్డీవో రమేశ్‌రాథోడ్ తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులను పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగత్‌సింగ్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను చూపుతున్న నార్కోటిక్స్ డీఎస్పీ సైదులు, విద్యార్థులు

మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

హసన్‌పర్తి, నవంబర్ 22 : అనంతసాగర్ శివారులోని ఎస్సార్ యూనివర్సిటీలో మత్తు పదార్థాలపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నార్కోటిక్స్ డీఎస్పీ సైదులు మత్తు పదార్థాల ఉపయోగించడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు అమ్మితే 87126 61711 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో డీన్ సుధాకర్, భూపాల్‌రాజ్, నార్కోటిక్స్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, నవంబర్ 22 : గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇటీవల నిధులు విడుదల చేసిన నేపథ్యంలో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మూడు నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సమావేశంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు శ్రీనివాస్, సంతోష్‌బాబు, డీఈ శ్యాం మోహన్, ఏఈ సౌజన్య పాల్గొన్నారు.

కుడా వైస్ చైర్మన్‌కు సన్మానం..

కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంలో విశేష కృషి చేసిన కుడా వైస్ చైర్మన్ అశ్వినీ తానాజీ వాకడేను రాష్ట్ర నాటక సంఘం సమాఖ్య ప్రతినిధులు సన్మానించారు. బల్దియా కార్యాలయంలో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సమాఖ్య అధ్యక్షుడు ఆకుల సదానందం, వివిధ జిల్లాల అధ్యక్షులు రమేశ్, భిక్షపతి, రవీందర్, రాష్ట్ర ఐక్య వేదిక సభ్యులు జనార్దన్, బాలాజీ, ప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

నిరసన తెలిపే హక్కు లేదా?

- ప్రతిపక్షాలపై కుట్రలు చేసినోళ్లు కాలగర్భంలో కలిసిండ్రు..
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

శాయంపేట, నవంబర్ 22 : రాష్ట్రంలో నిరసన తెలిపే హక్కు లేదా? అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. మండలంలోని గోవిందాపూర్‌లో శుక్రవారం గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. ఫార్మాసిటీకి రైతుల భూములను సేకరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, దీన్ని ప్రతిపక్షం కుట్ర చేయించినట్లు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికే 14 వేల ఎకరాల భూసేకరణ చేసి రెడీగా ఉన్నప్పటికీ, మరలా భూసేకరణ ఎందుకని రైతులు, ప్రజలు తిరగబడ్డారన్నారు. మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని అర్ధరాత్రి అరెస్ట్ చేసి జైల్లో పెట్టాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. లగచర్ల రైతులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. ఇందులో భాగంగా మహబూబాబాద్‌లో ధర్నా కార్యక్రమానికి సిద్ధపడగా, ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వలేదని, హైకోర్టును ఆశ్రయిస్తే 25న ధర్నాకు అనుమతి ఇచ్చిందని, ఇది రేవంత్‌కు చెంపపెట్టని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ మొదలుకొని మిగతా నాయకులు ఉద్దేశపూర్వకంగానే ప్రతిపక్ష నేతలను జైల్లో పెట్టారన్నారు. ప్రతిపక్షాలను బలహీనపరిస్తే ప్రజలే ప్రతిపక్షమై ఎదురుదాడికి దిగుతారని చెప్పారు. మాజీ సర్పంచులకు వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. ఏడాదైనా పాలనపై రేవంత్‌కు పట్టు రాలేదని తెలిపారు. ప్రధానీ మోదీ వన్ నేషన్, వన్ ఎలక్షన్ అంటున్నారని, అలా అయితే రేవంత్‌రెడ్డి పాలన ఎంతకాలం ఉంటుందో చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, నాయకులు రాంశెట్టి లక్ష్మారెడ్డి, దైనంపల్లి సుమన్, మారపల్లి నందం, గాజి రాజేందర్, అరికిల్ల ప్రసాద్, మోహన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

'ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలి'

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రిన్సిపాల్ జ్యోతి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 22 : ఆరోగ్యంపై జాగ్రత్తగా ఉండాలని ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. శుక్రవారం మెడికవర్, శరత్ కంటి దవాఖాన మెడికల్ విభాగం వారి సౌజన్యంతో కాలేజీలో నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ రమేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మెడికవర్ వైద్య సిబ్బంది చార్లీనా, అశోక్, అనిల్, కుమార్, సురేశ్, జ్యోతి పాల్గొన్నారు.

చెకుముకి పోటీలకు విద్యార్థుల ఎంపిక

దామెర, నవంబర్ 22 : మండలంలోని ఓగులాపురం సమీపంలోని డీస్నీల్యాండ్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ దయ్యాల శోభారాణి శుక్రవారం తెలిపారు. ఇటీవల దామెరలో నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన శ్రీమాన్, ప్రమోద్, నితిన్ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటరన్నారు. విద్యార్థులను పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, డైరెక్టర్లు రాకేశ్‌భాను, దినేశ్‌చందర్ అభినందించారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

- 37 తులాల బంగారం, 8తులాల వెండి, టీవీ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఏసీపీ దేవేందర్

నయీంనగర్, నవంబర్ 22 : అంతర్రాష్ట్ర దొంగను పోలీసులు అరెస్టు చేశారు. కేయూ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ దేవేందర్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. చెన్నారావుపేట మండలం నడిగడ్డ తండాకు చెందిన మాలోత్ హత్త్యా అలియస్ చిరంజీవి 15 ఏళ్ల క్రితం పెళ్లి చేసుకుని వడ్డేపల్లిలో కిరాయికి ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తుండేవాడు. తనకు వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలు చేసేవాడు. 2019 నుంచి ఇంతెజార్‌గంజ్, మడికొండ, స్టేషన్‌ఘన్‌పూర్, కేయూసీ స్టేషన్ల పరిధిలో మొత్తం 11 దొంగతనాలు చేసినట్లు తెలిపారు. నేరస్తుడు తన వద్ద ఉన్న దొంగ సొత్తును వరంగల్ ప్రాంతంలోని బంగారం షాపులో అమ్మేందుకు వెళ్తున్నాడని సమాచారం రాగా, పోలీసులు కేయూ క్రాస్ రోడ్డు వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రూ.25లక్షల విలువైన 37 తులాల బంగారం, 8 తులాల వెండి, టీవీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును ఛేదించిన సీపీఎస్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, కేయూ సీఐ రవికుమార్, ఎస్సై రవీందర్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

బంగారం చోరీ చేసిన ఇద్దరి అరెస్ట్

ఆత్మకూరు : పెంచికలపేట గ్రామంలో బంగారం చోరీ చేసిన ఇద్దరిని పట్టుకున్నట్లు పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ శుక్రవారం వెల్లడించారు. ఖమ్మం జిల్లా ఇందిరాగార్‌కు చెందిన ముద్దర్ని రతన్‌కుమార్, రత్నకుమారి ఇద్దరు వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలో నివాసం ఉంటున్నారు. 15 సంవత్సరాలుగా చిక్కు వెంట్రుకలకు స్టీల్ వస్తువులు అమ్ముతున్నారు. 20 రోజుల క్రితం ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలోని ఓ వృద్ధురాలి వద్దకు రత్నకుమారి వెళ్లింది. ముసలమ్మ చిక్కు వెంట్రుకలు ఇవ్వగా, బదులుగా అద్దం, గిన్నె ఇచ్చింది. ఈ క్రమంలో వృద్ధురాలు తన ఆరోగ్యం బాగాలేదని, తనకు ఎవరో చేతబడి చేశారని రత్నకుమారికి చెప్పింది. చేతబడి తగ్గించే వారు భద్రాచలంలో ఉన్నాడని, ఆ వ్యక్తిని ఇంటికి పంపిస్తానని చెప్పి, భర్తను ముసలమ్మ వద్దకు పంపించింది. ముసలమ్మ వద్దకు రతన్‌కుమార్ వెళ్లి ఆమె పుస్తెల తాడు, కమ్మలు ఒక డబ్బాలో వేసి, మరో డబ్బాలో బియ్యం పోశాడు. బియ్యం పోసిన డబ్బాను ముసలమ్మకు ఇచ్చి పూజ గది వద్దకు వెళ్లమని చెప్పాడు. పూజ చేసినంక ఒంటి గంటకు తెరవాలని చెప్పి నగలతో ఉడాయించాడు. కాగా, భార్యాభర్తలు శుక్రవారం ములుగు జిల్లాకు బైక్‌పై వెళ్తున్నారు. వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఏసీపీ తెలిపారు. నిందితులను పట్టుకున్న ఎస్సై పరమేశ్, కానిస్టేబుళ్లు రమేశ్, నర్సింగరావు, రమేశ్‌కు రివార్డు అందజేశారు. సీఐ సంతోశ్‌కుమార్ పాల్గొన్నారు.

నిందుతుల అరెస్ట్ చూపుతున్న పరకాల ఏసీపీ కిశోర్ కుమార్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

బాధితులు షీటీమ్‌కు ఫిర్యాదు చేయాలి

సుబేదారి, నవంబర్ 22 : వేధింపులకు గురవుతున్న మహిళలు మౌనం వీడి షీటీమ్‌కు ఫిర్యా దు చేయాలని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా పిలునిచ్చారు. షీ టీం నూతనంగా రూపొందించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం హనుమకొండలోని కమిషనరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాటాడుతూ పనిచేసే ప్రదేశాల్లో మహిళలు, బాలికలు, విద్యార్థులను వేధించినా, లైంగిక దాడులకు పాల్పడినా, ర్యాగింగ్ చేసినా వెంటనే బాధితులు షీ టీం పోలీసులకు లేదా 100కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో అదనపు డీసీపీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్‌రెడ్డి, వరంగల్ షీటీం ఇన్‌స్పెక్టర్ సుజాత పాల్గొన్నారు.

క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాయిని

జేఎన్ఎస్‌లో ఉత్సాహంగా దివ్యాంగుల క్రీడలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 22 : దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జేఎన్ఎస్‌లో క్రీడలు నిర్వహించారు. పోటీలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు అందరితో సమానమేనన్నారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖాధికారి జయంతి, ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షుడు మహేందర్, దివ్యాంగ పారా జనరల్ సెక్రటరీ ప్రశాంత్ పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న అధ్యక్షురాలు స్వర్ణలత

ఎల్కతుర్తి మహిళా సమాఖ్యకు జాతీయ అవార్డు

ఎల్కతుర్తి, నవంబర్ 22 : ఎల్కతుర్తి మహిళా సమాఖ్య జాతీయ స్థాయిలో 2024 సంవత్సరానికిను ఉత్తమ మండల సమాఖ్య గా అవార్డును అందుకుంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైక్రో స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో అవార్డును సమాఖ్య అధ్యక్షురాలు స్వర్ణలతకు ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్ అందజేశారు. అవార్డు రావడానికి కృషి చేసిన సెర్ప్ అధికారులు, డీఆర్డీవో, డీపీఏంలకు స్వర్ణలత కృతజ్ఞతలు తెలిపారు. ఐకేపీ ఏపీఏం రవీందర్, సమాఖ్య కోశాధికారి శైలజ, అదనపు ప్రాజెక్టు అధికారి సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దేవులపల్లి రాఘవేందర్

కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కల సాకారం

కాజీపేట, నవంబర్ 22 : కాజీపేట ప్రాంత ప్రజల నాలుగు దశాబ్దాల కోరిక అయిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరిం